
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
24 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :


# ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్రంలో రైతులను రాజులను చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- ఊరూరా పనుల జాతర
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు



**పెద్దపల్లి,ఆగస్టు 23(జనంసాక్షి) :** ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రూ 55 లక్షలు, రాగినేడులో రూ.70 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తామని పేర్కొన్నారు. యాసంగిలో 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించి రికార్డు సృష్టించామని తెలిపారు. రైతులను రాజులను చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 వంట గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి రుణాలు ఇవ్వడంతో పాటు, ఉచిత భీమా సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లాలో 9 సంఘ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 90 లక్షలు భీమా సొమ్ము చెల్లించాలని, మరో 50 మందికిపైగా మహిళలకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. బ్రాహ్మణపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణం, స్మశాన వాటిక, నల్లపోశమ్మ దేవాలయం వరకు సీసీ రోడ్డు, బ్రాహ్మణపల్లి నుండి అందుగులపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన అందరికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు యూనీస్, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ సమస్యలను పరిష్కరించాలి

**మంత్రి వాకిడి శ్రీహరి ని కలిసిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి**



**మంథని, (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయం లో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరిని జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని, అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని, మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపినట్లు ఈ సందర్భంగా క్రాంతి పేర్కొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదు..!

**కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదని కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ లోని ప్రాథమిక సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సురేందర్ రెడ్డి తెలిపారు. యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయన్నారు. రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, యూరియా కావలసిన రైతులు సహకార సంఘం లో సంప్రదించగలరని కోరారు. యూరియా మంథని నుంచి అక్రమంగా తరలిపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కు అభినందనలు

## పీఆర్టీయూటీ ఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పీఆర్టీయూటీ ఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ అభినందనలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఇండియాస్ టాప్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్ షియల్ పీపుల్ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్–2025 జాబితాలో చోటు సంపాదించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి శాలువా ,జ్ఞాపిక తో. సురేష్ సత్కరించారు. ప్రభుత్వం కోర్టు కేసులను సైతం అధిగమించి ఉపాధ్యాయుల ప్రమోషన్ ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నందుకు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల పలు పెండింగ్ సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకువెళ్లినట్లు కర్రు సురేష్ తెలియజేశారు.




# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- నేడు 6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఆగస్టు 23 (జనంసాక్షి):** రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి తో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ స్కాలర్షిప్లు తక్షణ విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దీక్షలు




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి).** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణం విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్షలను ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా శాఖ మంత్రి ఏర్పాటు చేయాలని ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్,కార్యదర్శి మల్లారపు ప్రశాంత్,, జూపల్లి మనోజ్, సంజన, అజయ్, దినకర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఆగమన్ స్వాగత కార్యక్రమం

## జై బోలో గణేష్ మహరాజ్‌కి జై



**రాయికల్ ఆగస్టు23 (జనం సాక్షి):**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల గణేష్ ఆగమన ఆహ్వాన పత్రికను శనివారం రోజున శ్రీ అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైడర్స్ యూత్ అధ్యక్షుడు ఎర్రవేణి రవి మాట్లాడుతూ…ఆదివారం రోజున రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో రాబోయే వినాయక నవరాత్రులను పురస్కరించుకుని రకరకాల వాయిద్యాల మధ్య భారీ కాయం గల వినాయక విగ్రహాన్ని తరలించే సందర్భంగా గణేష్ ఆగమన్ స్వాగత కార్యక్రమం యొక్క ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో , మ్యాలపు మురళి, వేముల సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, కారబర్ రాజేందర్, గెల్లె చిరంజీవి, వెలముల భూమయ్య, సుతారి తిరుపతి, దొబ్బల వేణుగోపాల్, లోకిని రాజేందర్, మందుల శీను, అందుర్తి గంగరాజం, బొజ్జ విజయ్, నామని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన వరి పంటకు నష్టపరిహారం అందించాలని బిజెపి నాయకులు వినతి



**నాగిరెడ్డిపేట,ఆగస్టు 23 జనం సాక్షి**…మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంత గ్రామాలలో నీటమునిగినా పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని శనివారం నాగిరెడ్డిపేట బిజెపి నాయకులు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకుండా రైతు వ్యతిరేకతను ఎదుర్కొందని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలుపరిచి రైతుల గోసను తీర్చాలన్నారు.ఫసల్ బీమా కొరకు రైతుల పక్షాన ప్రభుత్వ వాటానూ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమాన్లు,ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,గోపాల్, నాయకులు అంజయ్య, సిద్దిరాములు ,కృష్ణ ,విష్ణు,రాజు,బూత్ అధ్యక్షులు రాములు, గోపాల్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**సైదాపూర్ ఎస్సై చదువాల తిరుపతి**




**సైదాపూర్ ఆగస్టు 23 (జనం సాక్షి)** వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు సంబంధించి ఈసారి ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని సైదాపూర్ ఎస్సై చదువాల తిరుపతి తెలిపారు. శనివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27 నుండి జరిగే వినాయక మండపాల అనుమతుల కోసం %https://ganeshutsav.net%/ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన అనంతరం, సంబంధిత పోలీస్ అధికారులు మండప స్థలాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం)ను జారీ చేస్తారని వివరించారు. మండపాలను రోడ్డు మధ్యలో కాకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా, రోడ్ల పక్కన ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే వాలంటీర్లను నియమించాలని,అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఎన్వోసీ మంజూరుకు పోలీస్ శాఖ ఎటువంటి రుసుములు వసూలు చేయదు అని స్పష్టం చేశారు. వినాయక చవితిని ఇతర మతస్తులకు ఇబ్బంది కలగకుండా,సమన్వయంతో జరుపుకోవాలని, మండపాల నిర్వహణలో కమిటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .వినాయక ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం నిషేధించబడిందని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన వారికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# హైదరాబాద్ ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జనం సాక్షి)**ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నేడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద యు ఎస్ పి సి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నా కు కామారెడ్డి నుండి హైదరాబాద్ బయలుదేరిన యు ఎస్ పి ఎస్ నాయకులు,ఉపాధ్యాయులు శనివారం తరలి వెళ్లారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలైన పిఆర్సి, పెండింగ్ డిఏలు, సిపిఎస్ రద్దు, 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డుల మంజూరి, 398 వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, డీఎస్సీ 2004 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తదితర 63 డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు ఎస్ పి సి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర జరుగుతున్న మహా ధర్నాకు కామారెడ్డి నుండి యు.ఎస్.పి.సి నాయకులు బయలుదేరారు .ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా రాష్ట్ర వ్యాప్త బస్ యాత్ర మరియు రాష్ట్ర స్థాయి ధర్నా ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాకు నాయకులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, డీటీఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల, టి ఎస్ పి టి ఏ జిల్లా అధ్యక్షులు నరేందర్ యు ఎస్ పి సి జిల్లా నాయకులు వెంకటరెడ్డి, నళిని, ప్రభాకర్ ,సాయిలు, నీరడి నారాయణ, శ్రీనివాస్,శ్యామ్, వాణి,, సాంగోజు బాలయ్య, బాబురావు, నారాయణ, ప్రకాష్,గఫర్ ,అన్వర్, హరీష్, సునీల్, రూప్సింగ్,గోపాల్,దేవిజేయా నాయక్, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు మహాధర్నాకి హైద్రాబాద్ తరలివెళ్లారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఆకట్టుకున్న న్యూట్రిషన్ ఎక్స్పో

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** పౌష్టికరమైన ఆహారాన్ని విద్యార్థులకు ఇవ్వడం వలన వారు చాలా ఆరోగ్యంగా ఉంటారని వారి కార్యకలాపాలను హుషారుగా చేపడ తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినుత్నంగా ఆలోచిం పచేసే విధంగా ఏర్పాటు చేసినటు వంటి న్యూట్రిషన్ ఎక్స్పో కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటు వంటి జ్యోతిని వెలిగించి వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… పౌష్టికరమైన ఆహారం లేకపోవడం వలన ఎంతో మంది రోగాల బారిన పడుతున్నారని, పౌష్టికరమైన ఆహారాన్ని తప్పనిసరిగా చిన్నతనం నుండే అలవాటుగా చేయాలని తద్వారా వారి ఎదుగుదలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని వారు అభిప్రాయ పడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో సమయ భావం వలన చాలా మంది కలుషిత ఆహారానికి అలవాటు పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని శరీరాన్ని దృఢంగా చేసేటువంటి ఆహారపు అలవాటును అలవర్చుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడమే కాకుండా ఎక్కువ కాలం పాటు జీవించే విధంగా పలు సూచనలను సలహాలు పాటిస్తూ జీవనాన్ని కొనసాగించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంగ ణంలో వివిధ రకాల పౌష్టికరమైన ఆహారాన్ని చేసేటువంటి వస్తువులతో చక్కగా అలంకరించారు. విద్యార్థులు వివిధ రకాల పౌష్టికర ఆహారాల గురించి స్పష్టంగా సమగ్రంగా సమాచారాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నమూనాలు చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లిని పూజించే రోజు 'పోలాల అమావాస్య'

### తల్లి దీవెనలు ఉంటే అంతా శుభం



**మంథని, (జనంసాక్షి) :** పోచమ్మ తల్లి దీవెనను ఉంటే అంతా శుభం కలుగుతుందని పొలాల అమావాస్య రోజున ఆమె వ్రతాన్ని నిర్వహిస్తారు. శనివారం ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో పుచ్చకాయ పూజించారు. ఈ పోలాల అమావాస్య వ్రతంకు ఎంతో విశిష్టత వుంది. సౌభాగ్యం కోసం, పిల్లల యోగ క్షేమాల కోసం, తమ కుటుంబం కోసం శ్రావణ అమావాస్య రోజు పోలాల అమావాస్య వ్రతం ఆచరిస్తారు. శనివారం ఈ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఇది ఈ ప్రాంతాచారం. గ్రుహాచారం ఉన్నవారు పూజించే వ్రతం.పోలాల అమావాస్య పూజా విధానంఆడపిల్లక -వాలనుకునేవాళ్ళు( ఉన్నవాళ్ళు) గారెలు సమర్పించాలి.మగపిల్లవాడు కావాలనుకునే వాళ్ళు బూరెలు (ఉన్నవాళ్ళు ) అమ్మవారికి సమర్పించాలి.పోలాల అమావాస్య వ్రత కథపూర్వం పిల్లలమఱ్ఱి అనే గ్రామంలో సంతానరామావధానులు అనే స్మార్తపండితుడు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు మగపిల్లలు. అందరికీ పెళ్ళిళ్ళయి, కోడళ్ళు కాపురానికి వచ్చారు. పెద్దకోడళ్ళు ఆరుగురికీ పిల్లలు పుట్టారు గానీ, చిన్నకోడలు సుగుణకు మాత్రం పిల్లలు పుట్టడం, వెంటనే చనిపోతూండడం జరిగేది. అలా ఆరుసార్లు జరిగింది. ఆ కారణంగా ఏ కోడలికీ ఆ ఆరు సంవత్సరాలూ 'పోలాల అమావాస్య వ్రతం' చేసుకోవడం కుదరలేదు. అందుచేత సుగుణంటే వారికి చాలా కోపం. సూటిపోటి మాటలతో బాధించేవారు. ఏడవ సంవత్సరం సుగుణ మరోసారి గర్భవతి అయింది. ఈ సారి సుగుణను పిలవకుండా వ్రతం చేసుకోవాలని పెద్దకొడళ్ళు నిర్ణయించుకున్నారు. సరిగ్గా శ్రావణ అమావాస్యనాడు సుగుణకు ప్రసవమై, మృతశిశువును కంది. ఈ సంగతి తోటికోడళ్ళకు తెలిస్తే తనను వ్రతానికి పిలవరని తలచి, చనిపోయిన బిడ్డను తన గదిలో దాచి, ఎవరికీ అనుమానం రాకుండా తన కడుపు దగ్గర చిన్న గుడ్డలమూట వుంచి తన తోటికోడళ్ళతో కలిసి 'పోలాల అమావాస్య వ్రతాన్ని' ఆచరించింది. ఆ తర్వాత తన ఇంటికి వచ్చి మరణించిన తన పుత్రుని ఎత్తుకుని కన్నీటితో స్మశానానికి వచ్చి, గతంలో తన పుత్రుల సమాధుల దగ్గర కూర్చుని, కన్నీరు మున్నీరుగా విలపించ సాగింది. అప్పటికి బాగా చీకటి పడింది. ఆ సమయంలో గ్రామ సంచారానికి బయలు దేరిన పోలాలమ్మదేవి, సుగుణ దగ్గరకు వచ్చి 'ఎందుకు రోదిస్తున్నావు' అని అడిగింది. సుగుణ తన కన్నీటి కథను వివరించి చెప్పింది. పోలాలమ్మదేవి జాలిపడి, ' సుగుణా.., బాధపడకు. నీ పుత్రుల సమాధుల దగ్గరకు వెళ్లి, ఏ పేర్లయితే నీ పిల్లలకు పెట్టాలను కున్నావో ఆ పేర్లతో వారిని పిలు' అని చెప్పి మాయమైపోయింది. సుగుణ వెంటనే ఆ సమాధుత దగ్గరకు వెళ్లి తన పుత్రులను పేరుపేరునా పిలిచింది. వెంటనే ఆ సమాధుల నుంచి ఆమె పిల్లలు సజీవంగా లేచివచ్చి తమ తల్లిని కౌగిలించుకున్నారు. సుగుణ ఆనందంగా వారిని దగ్గరకు తీసుకుని, వారిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చి జరిగినదంతా తన తోటికోడళ్ళకు చెప్పింది. అందరూ సంతోషించారు. ఆనాటి నుండి ప్రతి శ్రావణ అమావాస్య నాడు ఈ వ్రతాన్ని ఆచరిస్తూ, పిల్లా,పాపలతో ఆనందమయ జీవితాన్ని అనుభవించి తరిస్తారు.

# జీడి నగర్ లో ఊరూరా ప్రగతి పనుల జాతర



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మంథని నియోజక వర్గం పరిధిలోని జీడి నగర్ గ్రామ పంచాయతీ లోని పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్, డి.సి.సి ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి సూర సమ్మయ్య శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా జీ.డి నగర్ గ్రామ పంచాయితీ సాధారణ నిధి నిధులతో 5 లక్షల రూపాయలుతో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఓరుసు కొమ్మూరమ్మ ఎల్లస్వామి, పల్లెపు కనకయ్య, పల్లెపు ఎల్లయ్య, ముద్దంగుల కనకయ్య, సంపంగి సమ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌కు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి విచ్చేసిన ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా లోని ప్రసిద్ధిగాంచిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానన్నీ మరింత అభివృద్ధి చేసి, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంక రాజు, సదా రెడ్డి, కనకయ్య, చంద్రమౌళి, సత్తయ్య తదిత రులు పాల్గొన్నారు.

# ఆర్కే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్పిసి - 2025 పర్యావరణ అవగాహన ర్యాలీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జనం సాక్షి)**స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ ఎస్ పి సి - 2025 లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు శనివారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల పెంపకం మరియు పర్యావరణ సంరక్షణ గురించి విద్యార్థులు, యువత ఎంతో బాధ్యతతో మన పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి మొక్కలను, చెట్లను కాపాడాలని మరియు కొత్తవాటిని నాటి వాటిని సంరక్షించాలని తెలియజేశారు.ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్ టెక్నాలజీ వంటి వాటితో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో ప్రకృతి వనరులను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు అందరూ కూడా తమ తమ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటాలని తెలిపారు. ఆన్లైన్ నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ్ కాంపిటీషన్ 2025 లో ప్రతి ఒక్క విద్యార్థి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని ఎకోమిత్ర ఇ సర్టిఫికెట్ పొందారని తెలిపారు.తదనంతరం ఆర్కే విద్యార్థులు మొక్కలతో భారీ ర్యాలీ చేసి, చెట్లు నాటాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్ బాలు, ప్రభాకర్, రవి, శ్రీధర్, లింగం, నర్సరెడ్డి, రాజు, మీన, శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిలింగ రామేశ్వరాలయంలో కొండచిలువ

**నాగిరెడ్డిపేట,ఆగస్టు 23 జనం సాక్షి.**..మండలం తాండూరు శివారులోని మంజీరా ఒడ్డున కొలువైన త్రిలింగ రామేశ్వరాలయంలో శనివారం కొండచిలువ కలకలం రేపింది.దీంతో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన మండల ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ త్రిలింగ రామేశ్వర ఆలయానికి చేరుకొని కొండచిలువ పామును పట్టుకుని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని ఉత్తచెరువు అటవీ ప్రాంతంలో వదిలేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్లికార్జున్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ రవికుమార్,అడవి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షర వికాసం తోనే సాక్షర భారత్!

### ఎంపీడీవో చిరంజీవి



రాయికల్ ఆగస్టు23 (జనం సాక్షి) :అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా శనివారం రాయికల్ లో బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, మహిళా సంఘాల సభ్యులకు, మెప్మా ఆర్పీలకు "ఉల్లాస్" శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ...అక్షరాస్యత ద్వారానే ఆధునిక సమాజంలో మనిషి సుఖంగా జీవించగలరని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం సామాజిక సేవలో భాగమని అక్షర వికాసం తోనే సాక్షర భారత్ సాధ్యమని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి మహేష్ మాట్లాడుతూ...గ్రామంలోని సామాజిక చైతన్య కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ...దేశాభివృద్ధి ఆ దేశ అక్షరాస్యత పై ఆధారపడి ఉంటుందని అక్షర వికాసంలో భాగంగా మండలంలోని 2152 మంది, పట్టణంలోని 382 మంది నిరక్షరాస్యులను 100 శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ...నిత్య జీవితంలో విద్య యొక్క ఆవశ్యకత చాలా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ లు కడకుంట్ల దొంతి సతీష్, సీఆర్పీలు రవీందర్, సత్య నారాయణ, రాజేష్, శ్రీనివాస్, సీసీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జడ్జి వినీల్ కుమార్




**బిచ్కుంద ఆగస్టు 23 (జనంసాక్షి)** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో గల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వినీల్ కుమార్ పేర్కొన్నా రు. శనివారం నాడు ఆయన కేంరాజ్ కల్లాలి గ్రామంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నుంచి మరణం వరకు చట్టాలు కలిగి ఉన్నాయన్నారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరు గౌరవం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి కేసుల బారిన పడవద్దని సూచించారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలను, బాలికలను వేధిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ దేశయ్, పీపీ విఠల్ రావ్, లక్ష్మణ్ రావ్, మల్లేషమ్, మొహమ్మద్, రాజు దేశయ్, జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా

### మంథని ఏడిఏ అంజని మిశ్రా



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలానికి గాను సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మంథని వ్యవసాయ సంచాలకులు అంజని మిశ్రా తెలిపారు .అందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబా టులో ఉన్నవి మొత్తం - 238 అందులో జనరల్ కేటగిరి లో - 187 ఎస్సీ కేటగిరిలో -35, ఎస్ టి కేటగిరీలో - 16, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం - (47) జనరల్ కేటగిరి - 36, ఎస్సీ కేటగిరి - 8, ఎస్ టి కేటగిరీలో - 3, రోటోవేటర్స్ మొత్తం - (14) జనరల్ కేటగిరి - 10, ఎస్సీ కేటగిరి - 2,ఎస్ టి కేటగిరీలో - 2, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1, ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లా మొదలగునవి) మొత్తం- (14) జనరల్ కేటగిరి -10, ఎస్సీ కేటగిరి-2, ఎస్ టి కేటగిరీలో - 2,బ్రష్ కట్టర్ మొత్తం (5) జనరల్ కేటగిరి - 3,ఎస్సీ కేటగిరి-1, ఎస్ టి కేటగిరీలో - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (2), జనరల్ కేటగిరి -1,ఎస్సీ కేటగిరి-1, స్ట్రా బెలర్ (2),జనరల్ కేటగిరి -1,ఎస్ టి కేటగిరీలో - 1, బండ్ ఫార్మర్(1) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసా య పరికరాలు కావలసిన రైతులు సంబంధిత మండల వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 30వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. అప్లికేషన్ ఫారం, 3 పాస్ సైజ్ ఫోటోలు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జిరాక్స్ కాపీలను జత చేయాలని పేర్కొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ.. స్వచ్ఛందంగా పని చేయాలి

- వృద్ధుల సంరక్షణ బాధ్యత వారసులదే
- న్యాయ సహాయం కోసం లాయర్ల ఏర్పాటు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

**రాయికల్ ఆగస్టు (జనం సాక్షి):**వయోవృద్ధుల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థ ..స్వచ్ఛందంగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి ప్రభుత్వ చట్టాలపై, వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు.వృద్ధాశ్రమంలోని వంటశాలను,వసతి గదులను, డైనింగ్ హాలును,స్టోర్ రూమ్,పరిసరాలను పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పలువులు జడ్జిలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.స్థానికంగా సమస్య పరిష్కారం కాకుంటే న్యాయ సేవ అధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అందరికీ న్యాయం చేస్తామని



అన్నారు.లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100,తదితర అంశాలను వివరించారు. ఆశ్రమంలో మెరుగైన వసతులు,పరిసరాల పరిశుభ్ర వంటి వాటిపైన దృష్టి సారించి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సుగాలి నారాయణ,సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కే.వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ,ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ ఆర్.లావణ్య,రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,సతీష్,విజయ్ కృష్ణ,డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్,తహసిల్దార్ ఉదయ్ కుమార్, సిడిపిఓ వరలక్ష్మి,ఏఎస్ఐ దేవేందర్,అడ్వకేట్ లు చిట్యాల నిఖిల్,రాజేందర్,మచ్చ శేఖర్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధ ఆదిరెడ్డి,నాయకులు నీరటి శ్రీనివాస్,ఆశ్రమ నిర్వాహకులు భరత్ రెడ్డి, మహిపాల్,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జనం సాక్షి)**గౌడులకు రిజర్వేషన్ వల్ల గీత కార్మికులకు ప్రయోజనమేమీ లేదు కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలి.సైదగౌని వెంకట్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శనివారం కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుంది అన్నారు.15% గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గౌడు లకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కల్లుగీత కార్మిక సంఘం మరియు గౌడ సంఘాలు ఆందోళన చేయగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15% రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15% ఇచ్చారు అది కూడా గతంలో వలె గౌడులకె ఇస్తామంటున్నారు. ఏ ప్రయోజనం కోసం రిజర్వేషన్స్ ఇచ్చారో అది నెరవేరదు అన్నారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారము 25% ఇవ్వాలి. అది కూడా కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈత చెట్లు పెంచడానికి ప్రతి గ్రామానికి 10 ఎకరాల భూమిని ఇవ్వాలని కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని దీనితో లక్షలాది మంది కి జీవనోపాధి కల్పించవచ్చు అని కల్లు గీత వృత్తి రక్షణకై చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు శేర్ల సాయాగౌడ్ రవీందర్ గౌడ్ సహాయ కార్యదర్శి రాజా గౌడ్. రమేష్ గౌడ్.బాలరాజు గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్ద పోతన్నగారి రాము ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జనం సాక్షి)** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా పెద్దపోతన్న గారి రాము పటేల్ ను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియం న్యూ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జిల్లా బీసీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు క్రిస్టోఫర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ కుమార్ పటేల్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరి డోంగ్లీ శ్రీనివాస్, రాష్ట్ర-జిల్లా బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలి అని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ



సంఘం నూతన కమిటీ నియమించబడింది. జిల్లా అధ్యక్షులుగా పెద్దపోతన్నగారి రాము జిల్లా ఉపాధ్యక్షులుగా నాగం దేవేందర్, గంధపు రాజు, ప్రధాన కార్యదర్శిగా పోగు పండు వర్కింగ్ ప్రెసిడెంట్గా బుడాల శ్రీనివాస్, బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక ఆకర్షణగా జిల్లా అధ్యక్షుని నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అందజేయగా, సభలో ఘనంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా రాము పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీల అభ్యున్నతి, సమాజ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నిక అయినటువంటి జిల్లా కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ సీనియర్ నేతకామ్రేడ్ సురవరంకు ఘన నివాళులు



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 23 (జనం సాక్షి)**భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి గా పని చేసి నల్లగొండ నుండి రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిన్నటి రోజున తుదిశ్వాస విడవడం పార్టీకి, కార్మిక కర్షక వర్గానికి తీరని లోటు అని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు పేర్కొన్నారు. ఈరోజు స్థానిక సుభాష్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వారు ఆయన చిత్రపటానికి పూలబాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం చిన్ననాటి నుండి కూడాతన తండ్రి అయిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట నాయకులు కామ్రేడ్ వెంకట్రామిరెడ్డి అడుగుజాడల్లో నడిచారని, సుధాకర్ రెడ్డిసిపిఐ పార్టీ ప్రాథమిక దశ అయిన ఏఐ ఎస్ఎఫ్ నుండి పార్టీ జాతీయ కార్యదర్శి గా ఎదగడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని సురవరం సుధాకర్ రెడ్డి గారు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన సంపూర్ణ మద్దును ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సోమ నాగరాజు, పండుగ పోషమల్లు, ఆకుల ఆంజనేయులు, లాల శీను, పండుగ చంద్రయ్య, దయ్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం మృతి పట్ల మంత్రి శ్రీధర్ బాబు సంతాపం



**మంథని, (జనంసాక్షి) :** ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందడం తీవ్ర బాధాకరం అని మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కార్మికుల హక్కులు , సామాజిక న్యాయం కోసం ఒక దృఢమైన పోరాట యోధుడు ఆయన అని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి తన జీవితాన్ని సురవరం అంకితం చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఘనంగా శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే సంబరాలు




**సుల్తానాబాద్,ఆగస్టు 23(జనంసాక్షి) :** శనివారం నర్సయ్య పల్లి గ్రామంలోని విజయ ఏసి ఫంక్షన్ హాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్,కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు తెలియజేస్తూ టాపర్లకు ముఖ్య అతిథి డాక్టర్ రేకులపల్లి విజయ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది.ఈ విద్యా సంవత్సరం వివిధ కళాశాలలో ఇంజనీరింగ్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి డిగ్రీ,పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహన ధీరుడు...అక్షరాస్యత పెంపులో వీరుడు

## :ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



**రాయికల్ ఆగస్టు 23(జనం సాక్షి):**జీతం వస్తే చాలు అనుకు నేవారు కొందరైతే..చదివిన దానికి సార్థకత..తీసుకున్న దానికి విలువ ఉండాలని ఉద్దేశంతో తాను నమ్ముకున్న విద్యా వ్యవస్థలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన.. ఎదురొడ్డి నిలబడుతూ విద్యావ్యవస్థ పై ఉన్న మక్కువతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,ప్రభుత్వ పాఠశాలలు మనుగడలోకి తీసుకొస్తున్నారు ఆ ప్రధానోపాధ్యాయుడు.తాను ఉపాధ్యాయ వృత్తిలో తడపడి నిలబడి ఎందరికో ఆదర్శవంతమై,నేడు అధికారుల చేత ప్రశంసలు పొందుతున్నారు అతనే రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గట్టు రమేష్ నరసయ్య.వివరాల్లోకి వెళ్తే రాయికల్ పట్టణానికి చెందిన గట్టు రమేష్ నరసయ్య ఒకప్పుడు విలేకరిగా సమాజాన్ని మేల్కొలిపే వార్త రచనలు కొనసాగిస్తూ,సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తు అందరికిఆదర్శంగా నిలిచారు.నీకుంటుత దీక్షతో శ్రమిస్తూ పిల్లలను సామాజిక సేవకులుగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి ఎందరో వ్యక్తులను సమాజ శ్రేయసుకులుగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు రామాజీపేట పాఠశాలను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ది అనంతరం మైతాపూర్ పాఠశాలలో పనిచేసి పేరుపొంది, నేడు రాయికల్ పట్టణంలో అంతరించిపోతున్న పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ దాదాపు 62 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు గట్టు రమేష్ నరసయ్య. దీనిలో భాగంగా రాయికల్ పట్టణంలో సెక్టోరియల్ స్థాయి సమావేశంలో భాగంగా రమేష్ నరసయ్య చేసిన సేవలు గాను ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ప్రశంసిస్తూ పాఠశాలకు పదివేల రూపాయల పారితోషికం తోపాటు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి,ఎంపీఓ సుష్మ,మండల విద్యాధికారి రాఘవులు,జిల్లా సెక్టోరియల్ అధికారీ మహేష్,ఏపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్,రాజేష్ శ్రీనివాస్, సిఆర్పిలు రవీందర్, సత్యానారాయణ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి




◆ఎస్ఎఫ్ఐ ఫీజుదీక్ష
◆విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 23 (జనం సాక్షి)**స్కాలర్ షిప్ ,రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ హెచ్చరించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ ఫీజు దీక్ష ను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజులుముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత చదువుల కోసం వెళ్లాలంటే ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు డబ్బులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంలో విఫలమైందని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ ప్రకటించుకొని విద్యార్థులందరినీ కలుపుకొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఫీజు దీక్షలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఫీజు దీక్షకు మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లారెడ్డి, రమణ లు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, భరత్, జశ్వంత్, నాయకులు తిరుపతి, మహేష్, నవీన్, శివ చరణ్, అజయ్, దినకర్, ప్రసంగి, జలంధర్, అఖిల, అక్షయ, ప్రనుష తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలని తాసిల్దార్‌కు వినతి



**సైదాపూర్ ఆగస్టు 23( జనం సాక్షి)** సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని తపస్ మండల అధ్యక్షుడు ధ్యావనపల్లి శ్రీకాంత్ రావు అన్నారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ధ్యావనపల్లి శ్రీకాంత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిపిఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన ఆనాటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సిపిఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సిపిఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వి శివకుమార్ శివకుమార్ తాపస్ జిల్లా నాయకులు సుధాకర్ దేవేందర్ పోగుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ బలగాల కవాతు (ర్యాలీ)



**జమ్మికుంట, ఆగస్టు 23 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని పురవీధుల గుండా శనివారం రోజున పట్టణ సిఐ. రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు కవాతు (ర్యాలీ ) నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ. రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి,దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గాంధీ చౌరస్తా నుండి పురవీధుల వెంబడి తిరుగుతూ కవాతు చేయడం జరిగిందన్నారు.ఈ నవరాత్రుల ఉత్సవాలు పట్టణ ప్రజలు చాలా సంతోషంగా ఎలాంటి అల్లర్లు జరుగకుండా శాంతి యుతముగా జరుపుకోవాలని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఐ.రామకృష్ణ గౌడ్ ని, పోలీసు బృందాన్ని శాలువాల తోసత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అష్టమి శనివారం అమావాస్య సందర్భంగా

## భక్తులతో పోటెత్తిన జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

## ఈవో గింజుపల్లి వేణు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

**ఎడపల్లి, ఆగస్టు 23 ( జనంసాక్షి ) :** దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంకు అష్టమి శనివారం అమావాస్య కావడంతో భక్తులు పోటెత్తారు. ఈ మేరకు భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజుపల్లి వేణు ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూ లైన్ వసతి తో పాటు మంచినీటి వసతిని కల్పించారు. ఇక్కడ వెలసిన అష్టముఖి కోనేరు దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచడంతో పాటు నేడు అష్టమి శనివారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ మేరకు బోధన్ ఏసిపి శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమలు స్వామివారిని దర్శించుకోవడంతో పాటు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు నవధాన్యాలతో అష్టముఖి కోనేరు చుట్టు తిరుగుతూ ప్రదక్షిణలు చేసిన అనంతరం మూలవిరాట్ ను దర్శించుకొని తరించారు. ఎంతమంది భక్తులు కుటుంబంతో సహా వచ్చి సహపంక్తి భోజనాలు సైతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి గింజుపల్లి వేణు, సిబ్బంది రఘు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :**



ఆదివారం రోజు గంగాధర మండలంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుందని ప్రతి ఒక్కరూ అందులో పాల్గొని విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. కరీంనగర్ ఆర్%డ%బి అతిథి గృహంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... జనహిత పాదయాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళు చున్నామన్నారు. కెటిఆర్ కొంత మంది దుర్మార్గులతో ప్రభుత్వం పై విష ప్రచారం చూపిస్తూ.. జనహిత పాదయాత్రను అడ్డుకుంటామని పిచ్చిప్రేలాపణలు చేస్తున్నారని, అడ్డు వస్తే ప్రజలు బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను తరిమికొడుతారని అన్నారు. కేటీఆర్ భాష థర్డ్ క్లాసికి మారిపోయి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ బీజేపీ వెంట వెళ్తారా...? యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని కేటీఆర్ చెప్తున్నారు. 10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎవరు ఇస్తారు తెలియదా..? యూరియా తెలంగాణ ప్రభుత్వం నుండి తయారు కాదు. యూరియా అంత కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. తెలంగాణ కి వివక్ష పూరితంగా ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనం చేయాలని చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తు రాక్షసానందం పొందుతున్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కొంతంది కృతిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పాద యాత్రలో ప్రజల వద్దకు వెళ్తూ ప్రజాహితం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లోకి చేరుతున్నాయా అనేదానిపై కార్యక్రమాలు తీసుకున్నాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా ఇస్తూ ఈ పాదయాత్ర ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుని సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థులు, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 19 నెలల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమం అభివృద్ధి చేసి చూపించింది. 21 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేశాం.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. నేడు ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాదయాత్ర లో పాల్గొంటారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు గంగాధర మండలంలో జన హిత పాదయాత్ర ఉంటుంది. ఈ పాదయాత్ర లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జి లు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలంతా పాల్గొంటారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అంజన్ ప్రసాద్, పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి నియోజక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## షి టిమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**బోధన్, ఆగస్టు 23 ( జనంసాక్షి ) :**

సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష అధ్యక్షతన షి టిమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టిమ్ ఏఎస్ఐ ఆశన్న మాట్లాడుతూ, సమాజంలో అనేక నేరాలు సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.. చిన్నతనంలో మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఉపాధ్యాయుల తల్లిదండ్రుల అడుగుజాడల్లో ఉండాలని తెలియజేయడం జరిగింది. ఫోన్లో ఎలాంటి అవాంఛనీయ మెసేజ్లను వీడియోలను చూడకూడదని, ఎవరి బెదిరింపులకు కూడా భయపడవద్దని విద్యార్థులకు స్పష్టం చేశారు. ఆశన్న మంచి అవభవాలతో పాట రూపంలో చెప్పటం జరిగింది. విద్యార్థి దశలో సమాజం పట్ల జాగురుకత, బాధ్యత, జీవిత లక్ష్యం కలిగి ఉండాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నా సాలూర మండల విద్యాశాఖ అధికారిని రాజీమంజుష అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురానే విజయ్ కుమార్ , గంధం సాయిలు , దండు రాజ్ కుమార్, విఠల్ కాంబ్లే, స్వామి, లక్ష్మి, విజయలక్ష్మి, అరుణ్ కుమార్, సంతోష్ యాదవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కె సిసి కెమెరాల ఏర్పాటు..

### ఎస్సై కిరణ్ కుమార్..

**మెట్ పల్లి, ఆగస్టు, 23,(జనంసాక్షి)**

నేరాల నియంత్రణకు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. నేరాల నియంత్రణకు పట్టణంలోని పలు కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటును ఆయన పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వ్యాపార సంస్థలకు, ఇళ్లకు కూడా సీసీ కెమెరాలు బిగించుకోవడం ద్వారా నేరాలు జరిగినప్పుడు త్వరితగతిన నేరస్తులను పట్టుకునే వీలు ఉంటుందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరస్తుడు కూడా నేరం చేసేందుకు జంకుతారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని ముఖ్య కూడలలో వ్యాపారులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ కిరణ్ కుమార్ సూచించారు. డిపార్ట్మెంట్ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా అవగాహన కల్పిస్తుందని వివరించారు. పట్టణంలో ముఖ్య కూడలను గుర్తిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా వ్యాపార, వాణిజ్య సంస్థల తోడ్పాటు తీసుకుంటామని అన్నారు.





## జగిత్యాల దేవిశ్రీ గార్డెన్స్ లో టిపిసిసి లీగల్ సెల్ సమావేశం..

మెట్ పల్లి, ఆగస్టు 23,(జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా దేవి శ్రీ గార్డెన్స్ లో మెట్పల్లి, కోరుట్ల,జగిత్యాల్ ధర్మపురి వేములవాడ సిరిసిల్ల బార్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులతో సమావేశం టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండి జగదీశ్వర్ సమక్షంలో న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి న్యాయవాదుల సలహాలు సూచనలు స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ 41/%ూ% సిఆర్పిసి బెయిలు విధానాన్ని వద్దు చేయాలని జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ సీనియర్ న్యాయవాదులకు పెన్షన్ న్యాయవాదులకు ఇంటి మంజూరు డెత్ బెనిఫిట్ 20 లక్షలకు పెంపు మెడికల్ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం ఏపీపీ జిపి నియామకల్లో కాంగ్రెస్ సైనికులకు అవకాశం కల్పించాలని పలువురు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు కోటగిరి వెంకటస్వామి కొమ్మిరెడ్డి లింగారెడ్డి అలల సత్యం హాఫీజ్ రజాక్ కీర్తి దినేష్ వంగ వేణు జేడీ సుధాకర్ నల్ల రాజేందర్ సురక్ష ఆనంద్ సుమలత ఏనుగు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

**బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ లో ఎలాంటి వర్గ విభేదాలు లేవు**

బోయిన్ పల్లి ఆగస్టు 23 (జనం సాక్షి)చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తెలిపారు .అలాగే బోయినపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని తెలిపారు. మండల కేంద్రంలో మహేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని గంగాధర మండల ఉప్పర మల్యాల నుండి మధురానగర్ వరకు జరహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణులు హాజరైతున్నందున బోయిన్ పల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బోయిన్పల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని కానీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఎలాంటి వర్గ విభేదాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్, నాయకులు కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, బోయిని పరుశురాం,తదితరులు ఉన్నారు



# సెప్టెంబరు 9న ఛలో హైదరాబాద్!



రాయికల్ ఆగస్టు 23(జనం సాక్షి): రాయికల్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కం వెంకటేష్ ఆధ్వర్యంలో రామాజీపేట గ్రామం లో వృద్దులు వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. రాయికల్ మండల ఇంచార్జి, నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహా గర్జనకు మండల వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్య్ క్రమంలో నల్ల నరేందర్, బెక్కం శేఖర్, మనోజ్, దీపక్, సుమన్, నరసయ్య, దిలీప్, దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన..

### నక్క సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి..



## కల్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్

మెట్ పల్లి, ఆగస్టు, 23(జనం సాక్షి)

మెట్‌పల్లి లోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ మరియు మెట్‌పల్లి మండలానికి చెందిన 1,30,15,080/– ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేళ ఎనభై రూపాయల విలువగల 130 కల్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ లబ్ధిదారులకి అందజేశారు.ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రగతి కుంటుపడిందన్నారు.కరోనా కష్ట కాలం లోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందని తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం నెరవేర్చలేదన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎమ్మార్వో నీత, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన డీజే యజమానులపై జిల్లా పోలీస్ కమిషనర్ ముందు 13 మంది బైండోవర్

బోధన్, ఆగస్టు 23 ( జనంసాక్షి ) : గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్–ఉల్–నబీ, దుర్గామాత ఉత్సవం సందర్భంగా బోధన్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసులలోని నిందితులను వచ్చే ఆరు నెలల పాటు సత్ప్రవర్తనను కొనసాగించుటకు డీజే యజమానులకు రూ. 2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్ కు 1 లక్ష మరియు డీజే ఆపరేటర్లకు రూ. 50,000/– స్వంత పూచీకత్తు పై జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ముందు 13 మందిని బైండ్ ఓవర్ చేశారు. జిల్లా పోలీసు కమిషనర్ ఆదేశాల ప్రకారం డీజే ఆపరేటర్లు, డీజే యజమానులు, ట్రబుల్ మాంగర్స్ పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడును లేని యెడల జైలు శిక్ష విధించడం జరుగుతుందని పోలీసులు వివరించారు. ఈ మేరకు బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ 02, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్



05, ఎడపల్లి పోలీస్ స్టేషన్ 03, రుద్రూర్ పోలీస్ స్టేషన్ 03 మొత్తం 13 కేసులలో 13 మందిని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి జిల్లా పోలీసు కమిషనర్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది.



## జన్మదినం సందర్భంగా బాశెట్టి హరీష్ కు ఘన సన్మానం

మెట్ పల్లి, ఆగస్టు, 23,(జనం సాక్షి)

జ్యోతి జాతీయ దినపత్రిక కోరుట్ల ఆర్సి ఇంచార్జ్ ,టియుడబ్ల్యూ జే ఐ జేయు జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు,బాశెట్టి హరీష్ జన్మదిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారితో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, జగిత్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దోమకొండ రమేష్, ముద్దం ప్రశాంత్,దురిశెట్టి దినేష్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,ముజ్జు,శ్యామ్, చిరంజీవి అన్వర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య



సదాశివ నగర్ ఆగస్టు 23 ( జనం సాక్షి)

శుక్రవారం రాత్రి సమయంలో, ధర్మరావుపేటకు చెందిన వడ్డే పుష్ప (వయసు 40 ఏళ్లు), భర్త కిషన్ తన గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు , మృతురాలు తన భర్త కిషన్ (ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్నారు) మరియు అతని కుటుంబ సభ్యుల నుండి నిరంతరం వేధింపులకు గురైనట్లు తెలిసింది. ఆ వేధింపులు మరియు మానసిక వేదనను తట్టుకోలేక మృతురాలు ఈ అతి దారుణమైన నిర్ణయం తీసుకున్నది. అని దరఖాస్తు ఇచ్చారు. దరఖాస్తు పై కేసు నమోదు చేయబడింది. విచారణ మొత్తం పూర్తయినాక తగు చర్యలు తీసుకోబడును.శవాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష నిమిత్తం తరలించగా, ఈ సంఘటనపై కేసు నమోదు చేయబడింది.

## చల్లూరు లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్





వీణవంక ఆగస్టు 23 (జనం సాక్షి)

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బెటాలియన్ తో కలిసి వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్లూరు గ్రామంలో మతపరంగా సున్నితమైన ప్రాంతాలలో శనివారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రానున్న రోజుల్లో గణేష్ నవరాత్రులు, దుర్గామాత నవరాత్రులు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కు చెందిన30 మంది పోలీసులు కరీంనగర్ స్పెషల్ యాక్షన్ టీం15 మంది పోలీసులు,స్థానిక 20 మంది పోలీసులుతో కలసి కవాతు నిర్వహించారు.ప్రధానంగా ప్రజలకు భరోసా కల్పించడం భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీయ సంఘటనలు నివారించడం సిబ్బందికి అ ప్రాంతాలపై అవగాహన పెంచడం అని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి లు తెలిపారు.రాపిడ్ యాక్షన్ ఫోర్స్,స్పెషల్ యాక్షన్ టీం, స్థానిక పోలీసులు సిబ్బందితో కలిసి మండలంలోని చల్లూరు గ్రామ శివారు పెట్రోల్ పంపు నుండి ప్రారంభమైన బస్టాండ్ చౌరస్తా ద్వారా గ్రామ వాడల నుండి గ్రామపంచాయతీ వరకు గస్తీ నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాలను సందర్శించారని తెలిపారు.స్థానిక గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవడానికి మాక్ డ్రిల్ నిర్వహించారు.శాంతి భద్రతలను కాపాడడానికి ఈ కార్యక్రమం ఒక ముందస్తు చర్య అని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఏ ఎఫ్ డుప్యూటీ కమాండర్ టిపి భగిల్, జమ్మికుంట ఎస్ఐ నాగరాజు, ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి,మాజీ సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్,గ్రామ ప్రజలు ఆయకులాల పెద్దలు,ముస్లిం పెద్దలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25వ తేదీన దివ్యాంగుల సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరం

### బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య

బోధన్, ఆగస్టు 23 ( జనంసాక్షి ) : తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష మరియు భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ లోని దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల గుర్తింపు మరియు నిర్ధారణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేసీ నందు ఈనెల 25వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య శనివారం ఓ ప్రకటనలో కోరారు. బోధన్ డివిజన్ లోని కృత్రిమ అవయవాలు అవసరం ఉన్న దివ్యాంగులు యుడిఐడి, సదరం సర్టిఫికేట్, ఇన్కమ్ లేదా రేషన్ కార్డు జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 4 సంబంధిత పత్రాలతో హాజరు కావాలని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య స్పష్టం చేశారు.

జనంసాక్షి

# సింగసముద్రం కాల్వకు రైతుల శ్రమదానంతో మరమ్మత్తులు

## మరమ్మత్తులకు కేటీఆర్ ఆర్థిక సహాయం ఇవ్వడానికి హామీ



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23,(జనంసాక్షి) :** ఎగువ మానేరు మత్తడి దూకుతున్న తరుణంలో సింగ సముద్రానికి వచ్చే మత్తడి నీళ్ళకు సంబంధించిన కాల్వ మరమ్మతులు చేయాలని గత 2, 3 రోజులుగా అధికారులకు చెప్పిన కూడ స్పందించకపోవడంతో శనివారం రైతులే శ్రమదానం చేసిన సమాచారంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమాచారం అందుకొని మరమ్మత్తులకు అయ్యే ఖర్చులు ఇస్తానని ప్రకటించడం జరిగింది. ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగ సముద్రం గత కొన్ని రోజులుగా ఎగువ మానేరు పొంగి పోర్లుతుండటంతో మత్తడి నీరు కాల్వ ద్వారా వచ్చి సింగ సముద్రంలో కలుస్తాయి. ఆ నీరే గొల్లపల్లి, బొప్పాపూర్ రైతులకు ఆధారంగా ఉంది. సింగ సముద్రపు చెరువుకు నీళ్లు వస్తే అవే నీళ్ళతో జక్కుల చెరువు, గాలం చెరువు, ఎల్లారెడ్డిపేటలోని గిద్ద చెరువు నిండుతాయని రైతులు అధికారులకు తెలిపారు. అయినప్పటికీ అధికారులు ఎస్కవేటర్ పంపిస్తామని చెప్పి స్పందించకపోవడంతో రైతులే శ్రమదానంతో పూడిక తీత పనులకు పూనుకున్నారు. అదే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ దృష్టికి తీసుకేళ్ళగా కాల్వలో ఉన్న తుంగ, గడ్డి, పూడికతీత, పొదలను తొలగించేందుకు అయ్యే ఖర్చు పూర్తిగా పార్టీ పక్షాన తామే భరిస్తామని రైతులకు హామీ ఇవ్వాలని బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కాల్వ నుంచి నీరు వృధాగా పోకుండా 500 బ్యాగుల మట్టిని కాల్వ మత్తడిపై పోసి వృధా నీటిని సింగ సముద్రం చెరువుకు మల్లించారు. తూమును మూసి కాల్వలో నీళ్ళు లేకుండా చేసి రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల పక్షనా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసిఆర్, కేటీఆర్ పై చేసిన అనుచిత వాక్యాలు వెనక్కితీసుకోవాలి

## జగ్గారెడ్డి వ్యాఖ్యలపై   కంచర్ల రవి గౌడ్ డిమాండ్




**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 23 (జనం సాక్షి)** కేసీఆర్, కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షులు జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. గురువారం సిరిసిల్ల లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్, ఐటీ రంగంలో తెలంగాణను దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడటాన్ని తాము సహించబోమని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డలను ఎందరినో బలిగొన్నదని పేర్కొన్నారు. “కేసీఆర్, కేటీఆర్‌పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని. ఎవరు అవకాశవాదులో తెలంగాణ ప్రజలు బాగా తెలుసన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్ అభిమానులుగా మేము ఊరుకోమని రవి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వద్లూరి సాయి, సూర్య, ఎస్.కె అఫ్రోచ్, శ్రీనివాసరావు, కిరణ్, రాజేష్, అర్జున్, సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో అఖిలభారత ఐక్య రైతుసంఘం పోస్టర్ ఆవిష్కరణ

## ఈనెల 25, 26 తేదీలలో ప్రథమ సభ




**ఎడపల్లి, ఆగస్టు 23 ( జనంసాక్షి )** ఈనెల 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ పట్టణంలో నిర్వహించే తెలంగాణ ప్రథమ అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని శనివారం ఎడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో భూమి కొరకు భూపోరాటం చేసి అనేక వేలాది ఎకరాల భూమి పేదలకు పంచటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం రైతులు పండించిన పంటకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించినప్పటికీ మూడు నెలలు నడుస్తున్న ఇప్పటికి విడుదల చేయకపోవడం తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు వేల పెంచి 4000 పెంచి ఇస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం వంటి అంశాలకు ఈ మహాసభ ఎంతగానో దోహదం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రేపు రేపు రైచంగా పోరాటాలకు ఈ మహాసభను రైతులు, రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గుమ్మల గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్, పొట్టి నడిపి నాగన్న, పుట్టి పార్వతి, రాజేశ్వర్, సుల్తాన్ సాయిలు, శ్రీపతి మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

**రాయికల్ ఆగస్టు 23 (జనంసాక్షి):** రాయికల్ పట్టణ కేంద్రంలో మండల స్థాయి స్వర్ణకార సంఘం భవనములో శనివారం రోజున మండల స్వర్ణకార సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా స్వర్ణకార అధ్యక్షుడు మూగల మారుతి ఆధ్వర్యంలో మండల స్థాయి స్వర్ణకార  ఎన్నికల నిర్వహకులుగా తొగిటి లక్ష్మీనారాయణ, కొమురవెల్లి రాజేందర్ లు  కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల స్థాయి స్వర్ణకార అధ్యక్షునిగా మూగల సంజీవ చారి, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి ఉపాధ్యక్షులుగా సాగర్, చారి, కోశాధికారిగా పొలాస సింహాచారి, సంఘ ముఖ్య సలహాదారులుగా గన్నవరం గంగాధర్, బెజ్జారపు ప్రసాద్, దురిశెట్టి వెంకటరాజం, తోగిటి సత్తయ్య,సహాయకార్యదర్శులుగా  సత్యం, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ లుగా కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, విక్రమ్, రమణయ్య, రవీందర్, శ్రీనివాస్, సుకుమార్ సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, జిల్లా స్థాయి స్వర్ణకార బాధ్యులు, పట్టణ స్వర్ణకారులు పాల్గొన్నారు.

# చలో సెప్టెంబర్ 9 న చేయూత పెన్షన్ల సింహ గర్జన విజయవంతం చేయాలి



**సైదాపూర్ ఆగస్టు 23( జనంసాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల వికలాంగుల మండల అధ్యక్షులు జక్కోజు బిక్షపతి  అధ్యక్షతన బొమ్మకల్ గ్రామంలో చేయూత పెన్షన్ల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల చేయూత పింఛన్దారుల పెంపుకై హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ స్టేడియంలో జరగనున్న లిమహాగర్జన సభ సెప్టెంబర్ 9నలి విజయవంతం చేయాలని  కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజుమాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సంఘాల తిరుపతి సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టల రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ మాజీ సర్పంచ్ ఏరుకొండ సుధీర్ ఎమ్మార్పీఎస్ దుదనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల.సమ్మయ్యహుజురాబాద్ మండల ఇంచార్జీ మొలుగురి అశోక్  దేవసాని ప్రియదర్శిని పద్మ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టెల రవీందర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల సమ్మయ్య మైల రాజు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు భాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు

**మెట్ పల్లి, ఆగస్టు 23,(జనం సాక్షి)** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, గట్టేపెల్లి రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ ఎస్పీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత : సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలి

## తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టీజీ సిపి ఎస్ ఇ యూ రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్ గౌడ్



**వేములవాడ, ఆగస్టు 23 (జనంసాక్షి):** సెప్టెంబర్ 1 2005 తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2 లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరుతూ టీజీ సిపి ఎస్ ఇ యూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై సి పి ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 19 నుంచి 31 వరకు చేపట్టిన 33 జిల్లాల్లో సి పి ఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో ఉద్యోగులు భాగమేనని ప్రభుత్వాలు గుర్తించాలని ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత కాబట్టి ప్రజా సంక్షేమ కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉద్యోగులు 30 నుండి 35 సంవత్సరాల జీవితాన్ని ప్రభుత్వ సేవకు అంకితం చేస్తున్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక అనారోగ్య కారణాలతో మానసిక ఆందోళన చెందుతున్నారని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఆర్థిక భద్రత కల్పించి ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగవెళ్ళి ఉపెందర్ మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానం రద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు విశ్లేషిస్తున్నారు,గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ జార?ండ్ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేశారని మన తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టారని ఆలస్యం కావడంతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించి వృద్ధాప్యంలో వారు ఆత్మగౌరవంతో జీవించేలా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి 2 లక్షల పై చిలుకు ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు తెలిపడంతో పాటు, ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని కోరారు. టీజీ సిపి ఎస్ ఇ యూ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో చేపట్టిన సి. పి. ఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న టి ఇ జె ఏ సి చైర్మన్ వి లచ్చిరెడ్డి కి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణకి టీజీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బానాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీ సిపి ఎస్ ఇ యూ రాష్ట్ర కోశాధికారి మారం లింగా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లారం అర్జున్, పురపాలక సంఘం టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, నాయకులు జ్యోతి, మాలతి టీజీ సిపి ఎస్ ఇ యూ నాయకులు పరశురాం, బాలు, వెంకటేష్, మంజుల ,అంజమ్మ, దేవేంద్ర, లావణ్య, లక్ష్మీ, రేష్మ, తదితరతో పాటు 50 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# మల్కపేట రిజర్వాయర్‌ను నింపాలని ప్రభుత్వ విప్‌ను కోరిన నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23,(జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి మల్కపేట రిజర్వాయర్‌ను నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మిడ్ మానేరు నుండి పదవ ప్యాకేజీకి నీటిని తీసుకెళు తున్నందున మనం కూడా మల్కపేట రిజర్వాయర్‌ను 3 టీఎంసీలకు నింపుకుంటే రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. గతంలో మాదిరిగా ఎల్లారెడ్డిపేట మండలంలోని కొన్ని గ్రామాలలో పంట చివరి దశలో నీటి ఎద్దడి కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి చొరవతో పంట పొలాలకు నీటిని విడుదల చేయించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా రిజర్వాయర్లో నీటిని నింపి ఉంచితే రైతులు అవసరాల దృశ్య నీటిని విడుదల చేసుకొని పంటలు పండించుకోవడానికి మార్గం సుగమవుతుందని అన్నారు. స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ సీఈ తో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్‌కు ఎల్లారెడ్డిపేట మండల రైతుల పక్షన ధన్యవాదాలు తెలిపామన్నారు. ప్రభుత్వ విప్‌ను కలిసిన వారిలో దొమ్మాటి నర్సయ్యతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, నాయకులు కల్లూరు బాపురెడ్డి ఉన్నారు.

# విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు



**వేములవాడ గ్రామీణం ఆగస్టు 23 (జనంసాక్షి):** ఈనెల 25, 26 న వేములవాడ గ్రామీణ మండల పరిధిలోని అండర్ 14, 17 బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామీణ మండల విద్యాధికారి లోకిని కిషన్ తెలిపారు. 25న బాలికలకు, 26న బాలురకు జిల్లా పరిషత్ హై స్కూల్ హనుమాజీపేట క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఎస్జీఎఫ్ కన్వీనర్ రమేష్ 8106706793 ను సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత మేగా వైద్య శిబిరం



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23,(జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్యమే మహా భాగ్యము, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చక్కగా చదివి ఉత్తమ భావి పౌరులుగా ఎదిగి దేశానికి, ఈ ప్రపంచానికి ఉపయోగపడుతారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి అన్నారు. అశ్విని హస్పిటల్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపరీక్ష, కంటి పరీక్ష, బి.పి, హిమోగ్లోబిన్ మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు సామాన్య, పేద కుటుంబాలకు చెందినవారని వీరికి ఉచిత మెరుగైన విద్య అందిస్తున్నామని అన్నారు. కళాశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమంలో, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రమదానం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అశ్విని హాస్పిటల్ డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, డాక్టర్. అభినయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి, డాక్టర్ అభినయ్, డాక్టర్ మహేష్, ఆప్తోమాలజీ నవనీత్, వైద్య సిబ్బంది హరీష్, రమేష్, శ్యామల, ప్రసన్న, అరవింద్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జెల గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నీరటి విష్ణుప్రసాద్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమి, బోధనేతర సిబ్బంది ఎం.డి తాజొద్దీన్, షాహీన సుల్తానా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

## రూరల్ సిఐ శ్రీనివాస్



**వేములవాడ గ్రామీణం ఆగస్టు 23 (జనంసాక్షి):** వేములవాడ రూరల్ మండల పరిధిలో గణేష్ మండప నిర్వాహకులు నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని వేములవాడ గ్రామీణ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. రూరల్ మండలం పరిధిలోని మండప నిర్వాహకులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. వాటి వివరాల ఆధారంగా అప్లైన్ చేయడం, విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, నిరంతర నిఘా ఉంటుందని, ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పాయింట్ బుక్ ఏర్పాటు చేసి, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుందన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు, జూదాన్ని నిర్వహించరాదన్నారు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలన్నారు.ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదని, విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలన్నారు. ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా, అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీసు వారికి శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అంజయ్య, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం పక్షపాత ధోరణి మానుకోవాలి

## ❑సంస్థ పరిపాలనను మెరుగుపరచాలి ❑బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 23 (జనంసాక్షి) :** సింగరేణి యాజమాన్యం పక్షపాత ధోరణి మానుకోవాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. శనివారం ఓసీపీ-3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి పరిశ్రమలో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరుగుతూ పరిపాలన విభాగం అస్తవ్యస్తంగా సంస్థ పురోగతికి,కార్మిక హక్కులకు కాపాడునకు అడ్డంకిగా మారుతున్నాయని, రాజకీయ జోక్యంతో వేలంపాట ద్వారా రావలసిన నూతన బొగ్గు గనుల సాధనలో సంస్థ ముందడుగు వేయలేక పోయిందని ఇప్పటికైనా నూతన బొగ్గు గనుల సాధనకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం,రాజకీయ పరిణామాలతో రాజకీయ జోక్యంతో కార్మికుల సంక్షేమం మౌలిక సదుపాయాలు రూపకల్పన చేయలేకపోయారని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల,సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత



గ్రామాల ప్రజలను చైతన్యపరుస్తూ సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిశ్రమలలో కోల్ ఇండియా మాదిరిగా సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలన్నారు. మైన్స్ మినరల్స్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారము వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని, తద్వారా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఆదాయ పన్ను నుండి కొంతమేరకు మినహాయింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, పొన్నమనేని వేణుగోపాలరావు, మాదాసి రవీందర్, ప్రమోద్ కాసల్, నాగ శ్రీనివాస్, నూతి శ్రీమన్నారాయణ, మడికొండ శ్రీనివాస్, చల్ల మల్లారెడ్డి, పరికిపండ్ల మొగిలి, తుంగ జనార్ధన్, మూదాం సత్తయ్య, భూక్య లింగం నాయక్, ముత్యాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

**○జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్**

**○ ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలిలి**

**○ టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి**

**పెద్దపల్లి,ఆగస్టు 23(జనంసాక్షి) :** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లిజిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్ కామ్) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రీషియన్ ( రూ.32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (రూ 19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ - ఫిట్టర్ / ఎలక్ట్రీషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( రూ 6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రీషియన్ / మేసన్ (రూ 12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

# వేములవాడ మార్కెట్‌లో పాత విక్రయదారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించండి**

**సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు**



**వేములవాడ, ఆగస్టు 23 (జనంసాక్షి):** వేములవాడలోని రెండో బైపాస్ వద్ద నిర్మాణంలో ఉన్న కొత్త మార్కెట్‌లో పాత కూరగాయల, పండ్ల, పూల విక్రయ దారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా వేములవాడలో జీవనాధారంగా కూరగాయలు విక్రయిస్తున్న స్థానిక పాత విక్రయదారులను గుర్తించి, వారికి మార్కెట్ షాపుల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులను కోరారు. అర్హతలు, పాత అనుభవాల ఆధారంగా పరిశీలన జరిపి న్యాయం చేయాలని తెలిపారు. అలాగే, వేములవాడకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే రైతులు, మహిళలు మూత్రశాలల వంటి మౌలిక అసౌకర్యాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరితగతిన శుభ్రతతో కూడిన మూత్రశాలలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే స్వయంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోంపెల్లి శాంతా, కొమురన్న, బుచ్చన్న, భార్గవ, కమల, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మోదీ కానుకగా సైకిళ్ల పంపిణీ

వేములవాడ(జనంసాక్షి): కంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా "మోదీ కానుకగా" సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 26 న మంగళవారం రోజున వేములవాడ కాలేజీ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్ హిందూ జనబాంధవుడిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం గొప్ప ఆలోచనతో తన కరీంనగర్ పార్లమెంటు పరిధిలో దాదాపు 20,000 సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గానికి సుమారు 2,000 సైకిళ్లు కేటాయించబడ్డాయి. ఈ సైకిళ్లను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పదవ తరగతి విద్యార్థులకు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణ స్వామి, గుంటి కనకయ్య, బోనాల శివ, గడ్డమీద శ్రీను, పిన్నింటి హనుమంతులు, మైలారం శ్రీను, కట్కం శ్రీనివాస్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, మల్లేశం యాదవ్, మెరుగు లక్ష్మన్, వెంకన్న, రాహుల్, బాబు, రఘుపతి, రేగుల శ్రీకాంత్, శంకర్, దన్ను, సాయి, పరశురాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**○ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి,ఆగస్టు 23(జనంసాక్షి) :** ఆగస్టు 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ,జడ్జి కే స్వప్న రాణి**

**సుల్తానాబాద్,ఆగస్టు 23(జనంసాక్షి) :** రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ స్వప్నరాని అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్వప్న రాణి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాలు అందరికీ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో అన్ని కోర్టుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు




నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్యాయం జరిగిన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు. యువతను చెడు మార్గాన నడిపించేందుకు వారి స్వార్థం కోసం చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని చాకెట్ల రూపంలో అందుబాటులోకి తెస్తున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునన్నారు.మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారి తండ్రులను జైలుకు పంపుతారని తెలిపారు. వాహనాల చట్టం,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ చట్టంపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి నరేష్ పటేల్ , ఆర్ ఝాన్సీ, శరత్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు చోర్ మోడీకి రోజులు దగ్గర పడ్డాయి

**దొంగ ఓట్లను తొలగించాలి..ఎలక్షన్ కమిషన్ స్పందించాలి**

**యూత్ కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని విరమింపజేసిన పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :

ఓట్ చోర్ ప్రధాని మోడీకి రోజులు దగ్గర పడ్డాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్ట కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వుమ్మెంతుల శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో గీతా భవన్ చౌరస్తా వద్ద" ఓట్ చర్ మోడీ హటావో దేశ్ కి బచావో"నినాదంతో శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పలువురు నాయకులతోపాటు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. శనివారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శ్యాంసుందర్ రెడ్డితో పాటు పలువురికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో విచ్చలవిడిగా బిజెపి పెద్దలు ఓట్లను దొంగిలిస్తున్నారని ఆరోపించారు. వీటిపై ఆధారాలతో సహా కాంగ్రెస్ అగ్ర నేత పరిశోధన చేసి వివరాలను బట్టబయలు చేసిన ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఓట్ల చోరీపై తక్షణమే ఎలక్షన్ కమిషన్ స్పందించి ఓట్లను ఓట్ల జాబితాను తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ పోలింగ్ స్టేషన్లలో గతంలో మాదిరిగానే వీడియో సీసీటీవీ ఫుటేజ్ ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఓట్లను దొంగలించిన ప్రభుత్వంగా పేరుగాంచిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిన కృష్ణ బాబు, కిమ్ ఫహద్, సయ్యద్ సజాద్, పొన్నం మధు, తాళ్లపల్లి శ్రీకాంత్, ఎండి అజీమ్, ఎల్కపెల్లి సిద్ధార్థ, పురుషోత్తం, వడ్డేపల్లి విష్ణువర్ధన్, ఉమ్మెత్తలా ఆశీష్ రెడ్డి, దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, వినీత్, సూరం సాయి, మహిళా నాయకురాలు రాజేశ్వరి, అనూష యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

మంథని, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆదేశించారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రామగిరి మండల ప్రజా పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో శనివారం ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇంధిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ వార్డులు, హైవే ప్లాంటేషన్, పౌర సేవల క్లియరెన్స్, ఎన్ ఎఫ్ బి ఎస్ మరణ కేసుల సర్వే, సోలారైజేషన్, పిఎం విశ్వకర్మ ఆన్‌లైన్ క్లియరెన్స్, కంపోస్ట్ షెడ్‌ల నిర్వహణ, రోజువారీ హాజరు, డిఎస్ఆర్ క్రమం తప్పకుండా పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణ, ఫాగింగ్ అప్లికేషన్, పన్ను వసూళ్లు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :**

ఆంధత్వము నిర్మూలించే బృహత్తర కార్యక్రమం లో భాగంగా లక్సెట్టిపేట్ చుట్టూ ప్రక్కన గ్రామస్థులకు కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రిలో ఉచిత కంటి క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ మాట్లాడుతూ... ఉచిత కంటి క్యాంపు ద్వారా ఎంపిక కాబడి, కంటి చూపు లోపించి బాధపడుతున్న 27 మంది బీదవారికి ఆధునిక పరికరాలు, అనుభవం ఉన్న డాక్టర్లుతో లయన్స్ రేకుర్తి కంటి దావఖానా లో ఉచిత క్యాటరక్ట్ సర్జరీ చేపించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆధ్వర్యంలో ఉచిత రవాణా, మందులు, అద్దాలు, భోజన సదుపాయాలు సమకూర్చి శనివారం రోజు వారిని తిరిగి వారి ఊరికి పంపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ ప్రభాకర్, సిబ్బంది ఆశు, రియాజ్, బాబా తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

# గిన్నిస్ రికార్డ్ ప్రయత్నం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :**

ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం రెండవ ముఖ్య సంచాలకులు కీర్తిశేషులు రాజయోగిని దాది ప్రకాశ్ మణి 18వ స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మా కుమారిస్ సమాజ సేవ ప్రభాగం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బ్రహ్మాకుమారిస్ సేవా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. బ్రహ్మాకుమారిస్ ముఖ్య సంచాలిక బీకే విజయలక్ష్మి, బ్రహ్మాకుమారి మనీషా, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కేశవరెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

దాది ప్రకాష్ మణి స్మృత్యర్థం బ్రహ్మాకుమారిస్ దేశవ్యాప్తంగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ శిబిరాల ద్వారా అత్యధిక సంఖ్యలో రక్తం యూనిట్లను సేకరించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. దాది ప్రకాష్ మణి సంస్థ సంస్థాపకులైన ప్రజాపిత బ్రహ్మా బాబా 1969లో దేహయాత్ర చాలించినప్పటి నుండి 2007 ఆగస్టు 25వ తారీకు వరకు సంస్థ రెండవ ముఖ్య సంచాలికగా సంస్థ అభివృద్ధికి, ప్రపంచవ్యాప్తంగా సంస్థ సేవా కేంద్రాల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. వీరి స్మృతి దినము ప్రతి సంవత్సరము విశ్వ బంధుత్వ దినోత్సవంగా బ్రహ్మాకుమారిస్ నిర్వహిస్తూ వస్తున్నారు.

**25న ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో..**

ఈనెల 25న ఎస్ఆర్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బి కే విజయలక్ష్మి తెలిపారు. ప్రతి ఏటా ఎంతోమంది రోగులు, ప్రమాదాలకు గురైన వారు సకాలంలో రక్తం అందుబాటులో లేక మరణిస్తున్నారని, అటువంటి వారిని ఆదుకోవడానికి రక్త దాన కార్యక్రమం తోడ్పడుతుందని కరీంనగర్ బ్రహ్మా కుమారి శాఖల సంచాలిక బి కే విజయ్ తెలిపారు. ఈ నెల 25న జరిగే రక్తదాన శిబిరంలో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తమ సంస్థ తరఫున సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు.

## 25న ఆలూరు నుండే విజయభారతి ర్యాలీ


ఆర్మూర్ ఆగస్టు 23 ( జనంసాక్షి):

ఆర్మూర్ నియోజకవర్గం ఆలూర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి బిఆర్ఎస్ లోకి చేరెందుకు సుమారు 200 కార్లతో ర్యాలీగా హైదరాబాద్ కు బయలుదేరనున్నట్టు విజయభారతి అరవింద్ చెప్పారు.బిఆర్ఎస్ భవన్ లో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు చెప్పారు.బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ పార్టీ కోసం కట్టుబడి ఉంటారన్నారు.బిఆర్ఎస్ పార్టీ చేరికలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పెద్దన్న పాత్ర పోషించారన్నారని,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు ముత్యం,సంతోష్, మాజీ సొసైటీ చైర్మన్ నలిమెల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్ళెం మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# బస్సాపూర్ ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)



శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ భిక్నూర్ మండలంలో బస్సాపూర్ గల ఆరోగ్య ఉప కేంద్రం ను ఆకస్మిక తనఖీ చేయడం జరిగింది. ఇట్టి ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ బస్వాపూర్ లోని ఆరోగ్య ఉప కేంద్రం లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మరియు బస్వాపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు..వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు. అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు భిక్నూర్ వైద్యాధికారి డా.యేమీమా ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.